**కథ**

# నిన్ను నీవు తెలుసుకో...

**అద్దం ముందు కూర్చుని తలదువ్వుకుంటున్న నన్ను, ఓ పండు వెంట్రుక తలలోంచి తొంగి చూసి పలకరిస్తూ 'నీకూ వయసైపోతోంది సుమా!' అంటూ హెచ్చరించింది.**

**"ధరణీ! నీ జుత్తు నెరవడం ప్రారంభించింది. డై చేయడం అలవాటు చేసుకోకూడదూ"**

**"నాకు డై చేయడం అంత ఇష్టముండదు సునందా!" అంటూ ఆమె మాటలను అంతగా పరిగణనలోకి తీసుకోలేదు.**

పర్యవసానంగా నల్లజుట్టులో సగభాగం తెల్లబడింది. సునంద చెప్పినట్లు చేయకుండా నిర్లక్ష్యం చేశానేమోనని ఇప్పుడు ఫీల్ అవుతున్నాను.

'నేను ముసలిదాన్నై పోతున్నానా?' ఒక్కసారిగా దిగులు వేసింది.

అంతలోనే నవ్వొచ్చింది. ఇప్పుడా! నేను నా పాతికేళ్ల వయసులోనే వయసుకి తగని పెద్దరికాన్ని పొందాను. నాన్నగారి మరణానంతరం ఈ ఇంటి బాధ్యతనంతా స్వీకరించాను. గత ఇరవై సంవత్సరాలుగా అధ్యాపకవృత్తి కొనసాగిస్తూ 'మంచి టీచర్' అని పేరు తెచ్చుకున్నాను.

నా వెనకున్న తోబుట్టువులందరికీ చదువులు చెప్పించి, వాళ్ల జీవితాల్లో స్థిరపడేట్లు చేయాలని ప్రయత్నించాను.

పెద్ద చెల్లెలు వసుధకి, చిన్న చెల్లెలు ప్రమదకి స్థాయికి తగ్గ సంబంధాలే చూశాను. పెద్ద తమ్ముడు ప్రకాష్ ఒరిస్సాలో స్టేట్‌బ్యాంక్ మేనేజర్‌గా ఉంటున్నాడు. ఇకపోతే చిన్న తమ్ముడు సుభాష్ గురించే నా బెంగంతా.

ఏ ఉద్యోగమూ కుదురుగా చేయడు. అసలు వాడికి పనిచేయడం ఇష్టమున్నట్లుగానే కనబడడు.

సుభాష్‌కి మా మేనమామ కూతురు కీర్తనని ఇచ్చి పెళ్లిచేశాం. వీడికిచ్చి కట్టబెట్టి దాని గొంతు కోశామేమోనని ఇప్పటికీ నేను బాధపడుతూ వుంటాను. వాళ్లకిద్దరు పిల్లలు.

మామయ్యకి మగపిల్లలు లేరు. పల్లెటూర్లో కిరాణా దుకాణం ఉంది. ఎన్నిసార్లో తన దగ్గరకొచ్చేసి 'రెక్కసాయం'గా వుండమని శతపోరాడాడు తమ్ముడిని.

కానీ 'ఇల్లరికం' వుండడం వలన మామగారికి చులకనైపోతానని, అసలాపని చేయడం వలన తన గౌరవ మర్యాదలకి ముప్పు వాటిల్లుతుందని డాంబికాలు పోయాడు సుభాష్.

ఇన్ని సంవత్సరాలొచ్చినా భార్యా బిడ్డలతో సహా అక్క సంపాదన మీద ఆధారపడి బ్రతకడానికి వాడికి నామోషీ కలగలేదు పాపం!

అసలు తప్పు వాడిది కాదు- వాడినలా తయారుచేసిన మా 'మాతృదేవత'ది. ఆఖరి సంతానమని వాడంటే ఆవిడకి పంచ ప్రాణాలు. వాడిని నేనేమన్నా మందలిస్తే చాలు, వాడిని వెనకేసుకొచ్చి నేను వెనక్కి తగ్గేలా చేసేది.

పండుటాకులాంటి అమ్మ వదనంలో అసంతృప్తి ఛాయలు చూడలేక వాడిని యధాశక్తి పోషిస్తున్నాను.

పాపం! కీర్తన ఉత్తమోత్తమురాలు. నామీద ఆధారపడి బ్రతుకుతున్నందుకు సిగ్గుతో చితికిపోతూ వుంటుంది. ఒకటి రెండు సార్లు మామయ్య దాని చేతి ఖర్చులకిచ్చిన డబ్బులు నాకివ్వబోయింది.

నేనే మందలించాను. 'పారసైట్'లా నామీద వాలిపోయి జీవిస్తున్నందుకు మగవాడుగా వాడు పౌరుషపడాలిగాని, ఇందులో ఆమె దోషమేముంది?

పోనీ మిగిలిన వారెవరైనా నన్ను కనికరించి ఉద్ధరిస్తున్నారా అంటే అదీలేదు. ముప్ఫై ఏళ్లు మీదపడినా, ఇద్దరు బిడ్డల తండ్రైనా కూడా సుభాష్‌ని ఇంకా పోషిస్తున్నా లేంది, మమ్మల్నెందుకు చూడకూడదని తలచారో ఏమో పల్లెటూర్లో వున్న వసుధ దాని పిల్లలిద్దర్నీ చదువుల కోసం నా దగ్గరకే పంపింది.

'నేనేం తీసిపోయానా' అన్నట్లుగా 'ఒరియా' చదువుల వలన తన బిడ్డల భవిష్యత్తు నాశనమౌతోందంటూ తన పిల్లలిద్దర్నీ నా దగ్గరకు తీసుకొచ్చి వదిలి వెళ్లాడు ప్రకాష్ పోటీగా.

నాకైతే ఇష్టం లేదు. కాని అమ్మ ముఖంలో వెలుగుకోసం ఇష్టం లేనిపని చేయవలసి వచ్చింది. ఇంట్లో ఇంతమంది వున్నా, నా మనసు చుట్టూ ఒంటరితనం 'ఇనుపవల'లా అతి భయంకరంగా అల్లుకొని వుంది.

అందరిలా సకాలంలో నేనూ పెళ్లి చేసుకొని వుంటే ఈపాటికి ఇద్దరో, ముగ్గురో పిల్లలకి తల్లినై వారి బాధ్యతలను ఆనందంగా మోస్తూ హాయిగా సంసారజీవితం గడుపుతూ వుండేదాన్ని.

కాని.. అర్ధాంతరంగా నాన్న మరణించడం వలన ఈ భారమంతా అనివార్యమై నా నెత్తిన పడింది. నా త్యాగం ఇందరి జీవితాలను వెలిగిస్తోందంటే అది నాకు ఆనందహేతువైంది.

అయినా ఏదో వెలితి. నిశీధి సమయాన, నీరవ వాతావరణంలో ఒంటరిగా ఏదో ఆర్తితో అలమటించే వేళ... నేనున్నానంటూ నా మనసులో 'వెలితి' భర్తీ చేయడానికి నా వీపునిమిరి నన్ను ఓదార్చే చల్లని కరస్పర్శకోసం హృదయం తహతహలాడుతూ వుంటుంది.

అందరికి అందరూ వున్నారు. కాని నాకెవరు వున్నారు?

ఈ దుర్భరమైన ఆవేదన నా ఎదలోతుల్ని కుదిపిపారేస్తుంది. అంతలోనే వీరందరూ నావారు కాదా! వీళ్లకోసం జీవితాన్నే త్యాగం చేసిన నన్ను వీరందరూ విస్మరిస్తారా? అని అనిపిస్తూ వుంటుంది అప్పుడప్పుడు.

కన్న తల్లిదండ్రుల్నే పిల్లలు చూడని కాలమిది. ఎందరో సంతానం వుండి కూడా వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రుల్ని ఓల్డేజ్‌హోమ్‌లలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న కాలమిది.

అలాంటిది అక్కాచెల్లెళ్లు-అన్నదమ్ములు వీళ్లకేం పట్టింది నన్ను చూడడానికి అని నిరాశగా కూడా అనిపిస్తూ ఉంటుంది.

ఇప్పుడైనా ఓ తోడు వెతుక్కుందామంటే... 'ఈ వయసులో పెళ్లికోసం వెంపర్లాట దేనికి' అని అందరూ ముఖాన నవ్వుతారేమోనన్న సంకోచం, సందేహం.

అసలు నేనిలా మోడులా మిగిలిపోవడానికి అమ్మకాదూ కారణం! ''నీ తరువాత వాళ్లందరినీ గాలికొదిలేసి నువ్వు పెళ్లిచేసుకుని వెళ్లిపోతావా?'' దైన్యం నిండిన చూపులతో, గాద్గదికమైన స్వరంతో అమ్మ పలికిన మాటలే నన్ను కట్టిపారేశాయి.

'దీనివలన నేను నిజంగానే సంతృప్తి పొందుతున్నానా?' అని ప్రశ్నించుకుంటే సమాధానం శూన్యం.

★ ★ ★

''ధరణీ! త్వరగా రా. టిఫిన్ చేద్దూగానీ'' అమ్మ కేకతో ఉలిక్కిపడి ఈ లోకంలోకి

వచ్చాను.

గబగబ జడ అల్లుకొని, చేతులు కడుక్కొని టేబుల్ దగ్గరకు నడిచాను. ఒక ప్లేట్లో ఇడ్లీలు, చట్నీ, కారప్పొడి వేసి అందించింది అమ్మ.

ఇడ్లీ తుంచి నోట్లో వేసుకున్నాను. రుచిలో ఏదో తేడా.

అమ్మ చేతి ఇడ్లీల్లా లేవవి 'ఇంకా మెత్తగా' రుచిగా ఉన్నాయి.

''ఇవాళేంటి! రుచిలో తేడా వచ్చింది'' తినడం ముగించి వాష్ బేసిన్‌లో చేయి కడుక్కుంటూ అడిగాను.

కప్పుతో కాఫీ తెచ్చి నా చేతికిస్తూ ''ఇవాళ ఇంట్లో చేయలేదు. అందుకే...'' అంది అమ్మ.

కాఫీ తాగుతూ ''అదేం?'' అడిగాను ఆశ్చర్యంగా.

''మరేం లేదు. మన ప్రక్కవీధిలోకి కొత్తగా ఓ కుటుంబం అద్దెకి దిగింది. మనలాగే పెద్ద కుటుంబం పాపం. అతనూ ఇంటికి పెద్దవాడు నీలానే. పెళ్లి కూడా అయింది. ఇద్దరు పిల్లలు.. అవిటి తమ్ముడు.. పెళ్లికెదిగిన చెల్లెలు. వీళ్ల స్వంత వాళ్లు కాదుట. సవితి తల్లి పిల్లలట. పల్లెలో బాగా బ్రతికిన కుటుంబమట.''

''సర్సరే... ఈ సోదంతా నాకెందుకు చెబుతున్నట్లు? అసలు నేనడిగినదేమిటి? నువ్వు చెబుతున్నదేమిటి?'' అన్నాను విసుగ్గా.

అమ్మ నొచ్చుకుంటున్నట్టుగా ముఖం పెట్టి ''ఇదే నీతో వచ్చిన చిక్కు. అసలేం చెబుతున్నానో వినవుకదా!'' అంది.

కొనసాగించమన్నట్టుగా చెయ్యూ్యాడించాను.

''పల్లె నుండి ఇక్కడకు వచ్చాక రెండు మూడు చోట్ల ఉద్యోగాల కోసం ప్రయత్నించినా దొరకలేదట. బాగా చదువుకున్న వాళ్లకే దిక్కూదివాణం లేదు. అత్తెసరు చదువులకెవరిస్తారు? ఏ వృత్తి చేసినా నిజాయితీగా చేయాలని అనుకున్నాడు. అందుకే రోజూ ప్రొద్దున్నే భార్యచేత ఇడ్లీలు తయారుచేయించి వాటినొక క్యాన్‌లో, చట్నీ ఒక క్యాన్‌లో తీసుకుని ఈ రెండు వీధుల్లో ఇంటింటా తిరుగుతాడు. నిన్న పప్పు నానబోయడం మరచిపోయాను. ప్రొద్దున్నే ఏ ఉప్మానో చేసి పెడదామనుకుంటే ఇంతలో వచ్చాడితను. అందరికీ తలా నాలుగు చొప్పున తీసుకున్నాను''

అమ్మ ఆపకుండా అనర్గళంగా చెప్పింది.

బ్రతక గలిగే ఆత్మవిశ్వాసం వుండాలేగానీ చేయడానికి ఏదో ఒక పని దొరక్కపోదు.

మా సుభాషూ ఉన్నాడు ఎందుకూ. హాయిగా, నిశ్చింతగా తింటూ, తిరుగుతూ..వాహ్! ఏం జీవితం. వీడికి 'వీరభోగ వసంతరాయలు' అని నామకరణం చేయచ్చేమో! చీకూచింతా లేని కులాసా అయిన జీవితం.

ఆలోచనల్ని పారద్రోలుతూ, అసహనంగా తల



విదిలించాను.

''ఇడ్లీలొక్కటే కాదు, పది గంటలకి ఇడ్లీలన్నీ అమ్మేసి ఇంటికెళ్తాడు. ఈలోపు అతని భార్య చేగొడీలు, జంతికలు తయారుచేయడం ప్రారంభిస్తుంది. మధ్యాహ్నం రెండయ్యేసరికి వాటినీ అమ్ముతాడు. పిల్లలింటినిండా ఉన్న మనలాంటి వాళ్లకి అవి చేసుకోవడం కన్నా, కొనుక్కోవడమే సుఖం'' అంది అమ్మ.

అతనెవరో కాని చాలా శ్రమజీవిలా ఉన్నాడు. పాపం, నాలాగే కుటుంబాన్ని పోషించడానికి జీవితాన్ని క్రొవ్వొత్తిలా కరిగించివేస్తున్నాడు.

ఆ భగవంతుడు ఎంత నిర్దయుడు? కష్టాలన్నింటినీ ఒకే మనిషిని జీవితకాలం అనుభవించమని నుదుట గీత గీస్తాడు.

అయితే అతడికి ఈ సంసార సాగరం ఈదడానికి భార్య అనే ఆధారం తోడుగా ఉంది. మరి నాకు?

టేబుల్ మీదున్న హేండ్‌బేగ్ అందుకొని చెప్పులు తొడుక్కుంటూంటే మేడమీదున్న మా ఇంటి ఓనర్ గబగబ నాకెదురుగా వచ్చాడు.

ఆయన ముఖం ఆవేశంతో ధుమధుమలాడుతోంది.

ఈ 'ఓనరుడు' మళ్లీ దేనికోసమో తగవుకొచ్చి

కె.కె.భాగ్యశ్రీ

నట్టున్నాడు. ఇంట్లో ఉన్న ఈ 'పిల్లపిశాచాలు' ఏదో ఒక అల్లరి చేయకమానరు. ఇతగాడు గొడవ పెట్టుకోడానికి రాకా మానడు. ఈ పిడుగులు మళ్లీ ఏం పాడు పని చేశారో?

''అమ్మా! ధరణమ్మా! చూడమ్మా! ఈ పిల్లకాయలేం చేశారో'' అన్నాడతను గొంతు సవరించుకుని ఉపోద్ఘాతం ప్రారంభిస్తూ.

''ఏం చేశారు?'' నీరసంగా అడిగాను.

''ఒళ్లు పై తెలియకుండా డాబామీద పరుగులు పెట్టి, ఆటలాడి బంగారం లాంటి పూల కుండీలు విరగ్గొట్టారు. ఏదో నీ ముఖం చూసి ఊరుకుంటున్నానుగాని, నాలుగు తగిలిద్దును'' అన్నాడాయన ఫిర్యాదు చేస్తున్నట్లుగా.

పాడు పిల్లలు.. ఒక్క క్షణం కుదురుగా ఉండరు కదా? నేనింట్లో ఉన్నంతసేపు కుక్కిన పేనల్లే ఉంటారు. నేను గడప దాటగానే విజృంభిస్తారు.

''మరోసారి ఇలా జరగకుండా చూసే పూచీ నాది బాబాయిగారు. వాళ్లని నేను దెబ్బలాడతాను. మీరు నిశ్చింతగా ఉండండి'' అన్నాను అభయమిస్తూ.

గొణుక్కుంటూ వెళ్లిపోయాడాయన.

నా కోపం అమ్మమీదికి మళ్లింది.

''పిల్లలంత అల్లరి చేస్తూంటే ఇంట్లో వాళ్లందరూ ఏం చేస్తున్నారు? గాడిదలు కాస్తున్నారా. వాళ్లని కాస్త కంట్రోల్‌లో ఉంచితే ఏం? ఛ.. ఛ.. ఈ పిల్లల వలన ఆయనతో రోజూ ఏదో ఒకమాట తినాల్సి వస్తోంది'' అన్నాను చికాగ్గా.

ఫ్రెష్‌గా తయారై స్కూలుకి వెళ్లబోయే ముందు ఆయనలా ఎగిరిపడ్డంతో హేపీ మూడంతా పాడైపోయింది.

అయితే అమ్మమాత్రం పిల్లలనే సమర్థిస్తూ ''చిన్న పిల్లలన్నాక అల్లరి చేయరా ఏమిటి? ఆ పాటిదానికే ఇతడింత గలాభా చేయాలా? అయినా కాచిన చెట్టుకే దెబ్బలు కాని కాయని చెట్టుకుంటాయా'' అంది మెట్ట వేదాంతం వల్లిస్తూ.

నాకు కోపం నసాళానికంటింది అమ్మ వాదనకి.

పెళ్లి-పేరంటం లేకుండా సన్యాసి జీవితం గడుపుతున్న నేను 'కాచిన చెట్టు'నయితే, ఈ పిల్లలను కన్న జననీ జనకులు ఏమౌతారు?

పిల్ల-పాప లేని నేను వీళ్లందరి చేత మాటలు తినడం ఎంతవరకు సమంజసం? నన్ను బలి పెట్టి, నా సమాధి మీద అమ్మ వారి జీవిత హర్మ్యాలకి పునాదులు వేసిందన్న సత్యం మరోసారి రుజువై, మనసుని మెలితిప్పింది.

మరి తర్కించలేక, మౌనముద్ర దాల్చి వీధిలోకి దారితీశాను.

★ ★ ★

''మేడమ్! మీకోసం ఎవరో వచ్చారు'' ప్యూన్ సత్తిబాబు వచ్చి చెప్పగానే ఆలోచనలో పడ్డాను.

నాకోసం వచ్చే విజిటర్స్ ఎవరై వుంటారు?

చెబుతున్న పాఠాన్ని ఆపి, పిల్లల్ని వర్క్ చేసుకోమని చెప్పి క్లాసురూమ్‌లోంచి బయటకొచ్చాను.

క్లాసురూమ్ బయట ఎవరో మగమనిషి నిలబడి వున్నాడు.

కాకీ రంగు నిక్కరు, పైన లేత నీలిరంగు గళ్ల చొక్కా, చామన ఛాయకి ఒక మెట్టు క్రిందనే వున్న శరీరపు రంగు.

అతన్ని చూస్తే ఎక్కడో చూసినట్లుగా అనిపిస్తోంది. కానీ ఎంత ప్రయత్నించినా గుర్తు రాలేదు.

''ఎవరూ?'' అన్నాను సందేహంగా చూస్తూ.

''నేను మేడమ్! ఆదినారాయణని'' అన్నాడతను సమీపంగా వస్తూ.

''ఆదినారాయణా! అంటే...'' ఇంకా అతనెవరో నాకు తట్టలేదు.

''మేము మీరుండే ప్రక్క వీధిలోనే ఉంటున్నాం. నేను ఇడ్లీలు, చేగోడీలు అన్నీ అమ్ముతూంటాను''

అప్పుడు వెలిగింది అతనెవరో. ఇదివరలో అమ్మ అతన్ని చూపించినా, దూరం నుండి చూడ్డంతో ఇప్పుడు వెంటనే గుర్తుపట్టలేకపోయాను.

అందుకు నొచ్చుకుంటూ ''ఏమీ అనుకోకండి.. పోల్చుకోలేకపోయాను. ఇంతకీ మీరేం పని మీద వచ్చినట్లు?'' అడిగాను.

''మరేం లేదు మేడమ్! మా పాప నందిత మీ స్కూల్లోనే టెన్త్‌క్లాస్ చదువుతోంది. పరీక్ష ఫీజు కట్టాలని, ఎల్లుండే ఆఖరి రోజు అని చెప్పింది. సమయానికి నా దగ్గర డబ్బులేదు. ఒక వారం రోజులు పోతే నెలవారీ ఖాతాల దగ్గర నుండి డబ్బులు

## ఊర్మిళ జోరు

**బాలీవుడ్‌లో ఇప్పుడు భూతప్రేతాలు తిరుగాడుతున్నాయి. ప్రేక్షకుల బలహీనతల్ని సొమ్ముచేసుకోవడంలో బాలీవుడ్ దర్శకులు బాగా ముందున్నారు. అందుకేనేమో ఈ ఏడాది సుమారు పది హారర్ సినిమాలు ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి. ఇప్పటికే కొన్ని సినిమాలు వచ్చినా రాంగోపాల్‌వర్మ 'భూత్' సంచలనం సృష్టిస్తోంది. '12వ అంతస్తు' పేరుతో తెలుగులో రిలీజ్ చేసిన ఈ చిత్రం బాక్సాఫీస్ హిట్ అయింది. ఈ చిత్రం ప్రస్తావన రాగానే రంగీలారాణి ఊర్మిళ తెరమీదికొస్తోంది. ఆమె ఇప్పుడు తన హెయిర్ స్టయిల్‌ని మార్చేసుకుంది. మునుపటిలా కాకుండా ఇప్పుడు గ్లామర్‌గా కనిపిస్తోంది. రాంగోపాల్‌వర్మ-అంత్రామాలి గురించి అడిగితే మాత్రం నవ్వి**



అందుతాయి. ఒకవేళ ఫైన్‌తో సహా పరీక్ష ఫీజు కట్టడానికి టైముందేమో కనుక్కునేందుకు వచ్చాను'' అన్నాడతను ఎంతో వినయంగా.

''ఆఫీస్‌లో కనుక్కోలేకపోయారా!'' అన్నాను సలహా ఇస్తూ.

''కనుక్కున్నాను మేడమ్. ఇంకొక పదిరోజుల వరకు టైముందన్నారు. ఎలాగూ వచ్చాను కదా! మా పాప ఎలా చదువుతోందో కనుక్కుందామని ఇలా వచ్చాను'' అతని మాటల్లో సంస్కారం ఉట్టిపడుతోంది.

చేసే వృత్తిని బట్టి, రూపాన్నిబట్టి మనిషి వ్యక్తిత్వాన్ని, సంస్కారాన్ని అంచనా వేయలేమని అతన్ని చూస్తే అర్థమౌతోంది.

''మీ పాపకేం, ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్. మంచి మార్కులతో పాసవుతోంది'' అన్నాను హామీగా.

''థాంక్యూ మేడమ్! మీ నోటి చలువ వలన అలా అయితే ఎంతో ఆనందం'' మరింత నమ్రతగా చెప్పాడతను.

అతను రంగు తక్కువగా వున్న, అంతగా రూపం లేకున్నా ఏదో వింత వెలుగు అతని ముఖాన్ని ఆవరించుకొని వుంది.

ముఖంలో ఎక్కడా దైన్యం లేదు. విచారం లేదు. బరువు బాధ్యతలు మోస్తున్న ఫీలింగ్ లేదు.

ఇతని త్యాగం ఆ కుటుంబాన్ని కాంతివంతం చేస్తోందంటే ఇతడు బాధల్తో ఎంత కృంగిపోయి ఉంటాడో అని ఊహించాను. కాని ఇతడు చూస్తే అంతులేని నిబ్బరంతో, ఆత్మసంతృప్తితో నిండి మేరుసమానధీరుడై గోచరిస్తున్నాడు.

ఇదెలా సాధ్యం?

బుర్రలో ఎన్నో రకాల సమస్యలు పెట్టుకొని, సతమతమవుతూన్న నా తల సగం పైగా నెరసిపోయింది. కళ్లక్రిందుగా నల్లని వలయాలు పాకి నా వయసుని రెట్టింపుగా చూపెడుతున్నాయి.

మరి ఇతనేంటి? ఇన్ని రకాల సమస్యలుండీ కూడా కళకళలాడుతూ కనిపిస్తున్నాడు?

ఎందుకో అతని గొప్పతనాన్ని కొనియాడాలనిపించింది.

''మా అమ్మగారు ఎప్పుడూ మీ గురించే చెప్తుంటారు. మీరెంతో మంచివారని, మీ కుటుంబం బాగోగుల కోసం అహరహమూ శ్రమిస్తారని... సవతి అన్నదమ్ముడిని, చెల్లెలిని ఎంత బాగానో ఆదరిస్తారని తెలిసింది. నిజంగా మీరు చేస్తున్న ఈ త్యాగం అసామాన్యం.

తోడబుట్టిన వారిని స్వంత అన్నదమ్ములే విడిచి, తమ దారి తాము చూసుకుంటున్న ఈరోజుల్లో మీరు వారిని ఇంత బాగా చూడ్డం నిజంగా మీ గొప్పతనం. మీరింత త్యాగబుద్ధితో ప్రవర్తించడం చూస్తూంటే భూమ్మీద దేవతలున్నారని అనిపిస్తోంది'' ప్రశంసాపూర్వకంగా అన్నాను నేను.

చిన్నగా నవ్వాడతను. నీలాకాశంలో వెన్నెల సంతకంలా, అతని ముఖం మీద తెల్లని చిరునవ్వు పరచుకుంది.

''వద్దు మేడమ్! అంత పెద్ద పేరు వద్దు. 'త్యాగం' అన్నంత బరువైన పదం వాడకండి. నేను నెరవేరుస్తున్నది నా 'బాధ్యత' అని మాత్రమే అనుకుంటున్నాను. త్యాగం చేస్తున్నామన్న భావన కలగగానే గుండె గుదిబండంత భారం మోస్తున్నట్టుగా తయారవుతుంది. అదే బాధ్యత అని భావించామనుకోండి దూదిపింజంత తేలిగ్గా మారుతుంది. నాకెప్పుడూ నా గుండెని తేలిగ్గా ఉంచుకోవడమే ఇష్టం'' అన్నాడు ఆదినారాయణ అచంచలంగా.

నా నోట మాట రాలేదు అతని వివరణకి.

''అయినా నేను వాళ్లని కేవలం పోషించడం మాత్రమే చేయడంలేదు. ఏం చేస్తే వాళ్ల భవిష్యత్తు ఉజ్వలంగా ప్రకాశిస్తుందో ఆలోచించి, వాళ్లని ఆ మార్గంలోకి మళ్లించాను. పెద్ద చెల్లెలు తెలుగు పండిట్ ట్రైనింగ్ అవుతోంది. ఇవాళ కాకపోతే రేపైనా దానికి ఉద్యోగం ఖాయం. తమ్ముడికి వికలాంగుల కోటాలో ఎస్టీడి బూత్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. అది కూడా కొన్నాళ్లలో జరగవచ్చు. ఇవాళంటే నేనుంటాను. నా తరువాత వాళ్ల జీవితం ఎలా గడుస్తుంది? నా తదనంతరం కూడా వాళ్లు సుఖంగా బ్రతకగలిగితే అంతే చాలు మేడమ్!'' అన్నాడు ఆదినారాయణ చెదరని ఆత్మవిశ్వాసంతో. అతని కళ్లు ఎందుకో చెమ్మగిల్లాయి.

నేనలా శిలలా బిగుసుకు నిలబడిపోయాను. ఇతని ఆలోచనలు వేరే దారిలో పయనిస్తున్నాయి. కుటుంబ భారాన్ని మోయవలసి వచ్చినం



## ఉందిలే మంచికాలం!

**'నువ్వేకావాలి' తరువాత మంచి బ్రేక్ కోసం చూస్తూన్న రిచాకి కాలం అంతగా కలిసిరావడంలేదేమో! అందుకే ఇప్పుడు మళ్లీ బాలీవుడ్‌కి మకాం మార్చేసింది. 'అగ్నిపంఖ్' పేరుతో శ్రీ అష్టవినాయక సినీ విజన్ ప్రైవేట్ లిమిటెడ్‌వారు నిర్మిస్తున్న చిత్రంలో ఆమె పొడుగుకాళ్ల సుందరి శిల్పాశెట్టి సోదరి షమితాశెట్టితో కలిసి నటిస్తోంది. రొమాంటిక్, సస్పెన్స్‌తో అందర్నీ అలరించేలా రూపొందుతున్న ఈ చిత్రంలో జిమ్మీ షెర్గిల్, రాహుల్‌దేవ్, దివ్య దత్తా, అశీష్ విద్యార్థి తదితరులు నటిస్తున్నారు. డెబ్భైయిదు శాతం షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ఆగస్టులో ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. ఈ చిత్రంతోనైనా రిచాకి మంచి రోజులు వస్తే అంతకన్నా కావాల్సిందేంటుంది?**

దుకు అతడేమాత్రం ఫీలవడం లేదు. పైగా అది తన 'బాధ్యత'గా భావించాడు.

మరి నేను? అనుక్షణం ఒక 'త్యాగమయి'లా ఫీలవుతూ, మానసికంగా కృంగిపోతున్నాను. ఎందుకీ వైరుధ్యం?

''వస్తాను మేడమ్! వారం రోజుల్లో ఫీజు కడ తాను'' నాకు నమస్కరించి వెళ్లిపోయాడు ఆది నారాయణ.

మనసంతా చెదిరిపోయిందతని మాటలతో. క్లాస్ చెప్పడం ఎలా పూర్తి చేశానో తెలీలేదు.

ఇల్లెలా చేరానో గుర్తులేదు. అన్యమనస్కంగా ఉన్న నన్ను చూసి అమ్మేదో అడగబోయింది. మారు మాట్లాడకుండా మేడెక్కిపోయాను.

మనసు చలించినప్పుడు అలా ఒంటరిగా కూర్చోవడం నాకలవాటు. నా ఏకాకితనం చూసో ఏమో అనేకానేక ఆలోచనలు అరివీర భయంక రంగా దాడి చేస్తున్నాయి నామీద.

'వద్దు మేడమ్! త్యాగం చేస్తున్నామన్న భావన కలగగానే గుండె గుదిబండంత భారం మోస్తున్న ట్టుగా తయారవుతుంది' పదే పదే ఆదినారా యణ మాటలు గుర్తొస్తున్నాయి.

ములుకుల్లా గుచ్చుకుని మది కెలుకుతు న్నాయి.

ఇన్నాళ్లుగా ఆ ఫీలింగ్‌తోనే నేను నా వారందరి మంచిచెడ్డలు కనిపెట్టాను. అందుకేనేమో మనసె ప్పుడూ వెయ్యి టన్నుల భారం మోస్తున్నట్టుగా, కలత చెంది వుండేది.

నేను వాళ్లందరినీ ఉద్ధరిస్తున్నాననే అనుకుంటు న్నానుగానీ ఇంటికి పెద్ద సంతానంగా అది నా 'బాధ్యత' అనుకోలేదేనాడూ.

అన్నింటికీ సమానత్వం సమానత్వం అంటూ గొంతు చించుకుని నినాదాలు చేసే ఈ నారీ లోకం కన్నవారి యోగక్షేమాలు చూడ్డం విష యంలో మగవారితో ఎందుకు పోటీ పడటం లేదు?

'నిజం చెప్పు! నేను నీకు పెళ్లి చేయకుండా అట్టే పెట్టేశానా? ఇప్పుడప్పుడే పెళ్లిచేసుకో నన్నది నువ్వుకాదు' అమ్మ నా కళ్ల ముందర నిలిచి, నిలదీసి అడిగిన ట్టుగా అనిపించింది.

అవును! నేను ఎంఏ ఫైనల్‌లో వుండగా, నాన్న ఉన్నప్పుడే నాకో మంచి సంబంధం వచ్చింది. పెళ్లికొ డుకు మంచి ఉద్యోగస్థుడు. కాని చదువుమీద ఉన్న వ్యామోహం కొద్దీ ఆ పెళ్లిని కాదన్నాడు. పిహెచ్‌డి చేయాలన్న ఆరాటంలో ఆ సంబంధం తోసిపుచ్చాను.

నా పిహెచ్‌డి పూర్తయ్యేసరికి నాన్న మరణించడం.. అమ్మ అసహాయత.. తమ్ముళ్లు..చెల్లెళ్ళ కళ్ళలో అభద్రతా భావం... ఇవన్నీ నన్ను కర్తవ్యోన్ముఖురాల్ని చేశాయి.

కాని.. ఇన్నాళ్లుగా నేను ఇలా మిగిలిపోడానికి కారణం అమ్మేనేమోనన్న అపోహలో పీకల్లోతు కూరుకుపోయాను.

ఏ తల్లైనా తన బిడ్డల బ్రతుకు బలిపెట్టాలను కుంటుందా? అందరు సంతానం చల్లగా ఉంటే చాలనే తలపోస్తుంది.

మరి నేనెందుకలా తప్పుగా ఆలోచించాను?

ఆలోచించి చూస్తూంటే వీటన్నింటికీ ముఖ్య కారణం నేనేదో 'త్యాగం' చేస్తున్న భావన కలగ డమే అనిపిస్తోంది.

నా 'త్యాగవృక్షం' కింద వీళ్లందరూ సేద తీరు తున్నారని, నేను కనుక లేకపోతే వీళ్లందరూ లేరన్న భ్రమలో బ్రతుకుతున్నాను.

నా తరువాత కూడా వీళ్లు హాయిగా వుండాలని నేను ఆలోచించి వుంటే కర్కశంగా ప్రవర్తించైనా సరే వీళ్లని దార్లో పెట్టేదాన్నేమో!

'త్యాగమ'నే మేలి ముసుగు ధరించి మురిసి పోతూ, 'బాధ్యత'ని విస్మరించాను. నిజమైన త్యాగమంటే ఉన్నన్నాళ్లు ఇన్ని మెతుకులు పడేసి చేతులు దులుపుకోవడమే కాదు.. అని అర్థమౌ తోంది.నా తదనంతరం కూడా వారు హాయిగా వుండే మార్గాన వారిని నడిపించగలిగిన 'బాధ్యతే' అసలైన 'త్యాగం'.

నేనేం చేయాలో ఇప్పుడొక ప్రణాళిక వేసుకు న్నాను. ఒక వారంలోగా దాన్ని అమలు పరచాలని దృఢంగా నిశ్చయించుకున్నాను.

'చిత్రం!' నా మనసిప్పుడు భారంగా లేదు. గాలి కన్నా తేలిగ్గా మారిపోయింది. హాయిగా అనిపి స్తోంది.

★ ★ ★

''సుభాష్! ఇదుగో మీకోసం ఈ వీధిలోనే అద్దెకు తీసుకున్న ఇంటి తాళం చెవులు. రెండు నెలలకు సరిపడా సరుకులు కొని వుంచాను. జగ న్నాథంగారి బట్టల షాపులో అకౌంట్లు రాస్తే నెలకు పన్నెండొందలు ఇస్తానన్నారు. కష్టపడితే ఇంకా ఫలితం ఉంటుంది. మంచిరోజు చూసి ఇల్లు మారండి.'' నా గొంతులో ఏరోజూ వినప డని శాసనం ధ్వనించిందో ఏమో, సుభాష్ పన్నెత్తి మాట్లాడలేదు. కిక్కురుమనకుండా తాళాలందుకున్నాడు.

అమ్మ ముఖంలో ఆశ్చర్యానందాలు. కీర్తన కళ్ళలో కోటి తారకల తళుకులు. పెద్ద తమ్ముడికి ఉత్తరం రాసిపడేశాను. అమ్మకి ఆరోగ్యం సరిగా లేదని, పిల్లలకి చాకిరీ చేయలేదని, నాక్కూడా ఇంట్లో ప్రశాంతత కొరవడిందని.. అంతగా తెలుగు చదువులు కావాలంటే పిల్లలను హాస్టల్‌లో జాయిన్ చేస్తే, వారం వారం వెళ్లి క్షేమసమాచా రాలు కనుక్కొంటానని రాశాను.

ఏమనుకున్నాడో ఏమో! వెంటనే వచ్చి పిల్లలని హాస్టల్‌లో చేర్చాడు.

వసుధ కూడా వచ్చి తన పిల్లల్ని కూడా తీసుకు పోయింది వాళ్ల బావగారింట్లో ఉంచి చదివిస్తా నంటూ.

చిన్నబోయిన వాళ్ల వదనాలు చూసి కాస్త జాలి నిపించినా, 'అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం' మేలని అనుకొని హృదయాన్ని ఊరు కోబెట్టాను.

ఇవన్నీ చేసినందుకు అమ్మ నన్ను కోపగించు కుంటుందేమో అని అనుకున్నాను. కాని, వడలి పోయిన అమ్మ వదనం తృప్తితో కళకళలాడింది.

''మంచిపని చేశావు ధరణీ! నాకా శక్తి ఉడిగిపో తోంది. ఎవరికి చెప్తే వారికి కోపం వస్తుందేమో నని నలిగి చచ్చానిన్నాళ్లూ. ఇన్నాళ్లకి నీ పుణ్య మాని నాకు విముక్తి కలిగింది. అన్నట్టు సుందర మ్మగారు నీకోసం ఓ సంబంధం చూశారు. అన్ని విధాలా నీకు తగినది. నువ్వు ఊ అంటే నే వెళ్లి మాట్లాడతాను'' అంది ఆప్యాయంగా నా వీపు నిమురుతూ.

అమ్మ కన్నుల్లో చెమ్మ. అమ్మ మనసు మమతల పూల రెమ్మ.

అమ్మని అపార్థం చేసుకున్నందుకు నాలో పశ్చాత్తాపం అగ్నిలా రగులు కుంది. అమ్మ చేతి స్పర్శలోని చల్ల దనం ఆ అగ్నిని చల్లార్చింది.

''నాకిక ఏ తోడూ అవసరం లేదమ్మా! నీకు విశ్రాంతినివ్వడమే నా తరువాతి కర్తవ్యం'' అన్నాను ఆ కర స్పర్శలోని కమ్మదనాన్ని ఆస్వా దిస్తూ.

ఇన్నాళ్లుగా నేను కోరుకునే ఓదార్పు, ఆ 'స్పర్శ'లోనే లభిం చింది. ✤

